ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వందే భారత్ రైలు మన దేశంలో పెరుగుతున్న సాంకేతిక సామర్థ్యానికి సంకేతమని , వికసిత్ భారత్ దర్శనీకతకు ప్రతిబింబమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. రానున్న నెలల్లో దక్షిణాసియాలో , ముఖ్యంగా భారత్ లో ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉంటుందని ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదికలో తెలియచేసింది.

3. భారత్ ను అభివృద్ధి చెందిన , స్వావలంబన సాధించిన దేశంగా తీర్చిదిద్దేందుకు రానున్న రెండు దశాబ్దాలు కీలకమని ఉపరాష్ట్రపతి CP రాధాకృష్ణన్ అన్నారు.

4. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ WPL క్రికెట్ లో యూపి వారియర్స్ - ముంబై ఇండియ న్ కు 188 పరుగుల విజయలక్ష్యాన్ని నిర్దేశించింది.

**FUR. EVE. PM-MALDA RALLY:**

భారత తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్ లోని మాల్దాలో వర్చువల్‌గా జెండా ఊపి రైలును ప్రారంభించారు. హౌరా , గుహటీ మధ్య ఈ రైలు నడువనుంది. మరో ఏడు అమృత్ భారత్ రైళ్లను కూడా ప్రధాని ప్రారంభించారు. పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 823 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన 16 ఆధునిక కోచ్‌లు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో 3,250 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రయాణం, వాణిజ్యం యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి వేగం చేకూర్చే ఉద్యమానికి మాల్దా నుంచి కొత్త ఊపొచ్చిందని అన్నారు.

బైట్ : ప్రధానమంత్రి

వికసిత్ భారత్ దృష్టిని ప్రతిబింబించే ఈ రైలు 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద భారత్ సాధిస్తున్న సాంకేతిక పురోగతిని స్పష్టంగా చూపుతోందని మోదీ తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రధాన ఆకర్షణగా, భారత్‌లోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించడం జరిగింది. ఈ రైలు పశ్చిమ బెంగాల్‌లోని హౌరా నుంచి అస్సాంలోని గువాహటి వరకు నడుస్తూ, ఆధునిక సౌకర్యాలు మెరుగైన సౌకర్యంతో సుదూర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. రైల్వే రంగం వేగంగా ఆధునీకరణ చెందుతోందని, విద్యుదీకరణ, స్టేషన్‌ల పునర్వికాసం జరుగుతోందని, దేశ వ్యాప్తంగా ఇప్పటికే 150కు పైగా వందే భారత్ రైళ్లు నడుస్తూ ముఖ్యంగా పేదలు మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూరుస్తున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉత్తర బెంగాల్‌ను దక్షిణ పశ్చిమ భారతదేశంతో అనుసంధానిస్తూ తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటకతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**WORLD ECONOMIC FORUM- OUTLOOK:**

వాణిజ్య రంగంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో దక్షిణాసియా ఇప్పటికీ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రాంతంగా నిలుస్తోందని, ఈ వృద్ధికి భారత్ ప్రధాన ఆధారంగా కొనసాగుతోందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) తాజా సర్వే వెల్లడించింది. వచ్చే వారం జరగనున్న దావోస్ వార్షిక సమావేశానికి ముందుగా విడుదలైన ఈ సర్వేలో ఇదే ముఖ్యమైన అంశంగా వేదిక పేర్కొంది. చీఫ్ ఎకనామిస్ట్స్ అవుట్‌లుక్ నివేదిక ప్రకారం, ఉపాధిపై ఉన్న పరిమితులను తగ్గిస్తూ భారత్ తన సంస్కరణల మార్గంలో ముందుకు సాగుతోందనీ. అలాగే అమెరికా టెక్నాలజీ సంస్థల పెట్టుబడులతో పాటు కృత్రిమ మేధ (ఏఐ) స్వీకరణ వేగంగా పెరుగుతోందని నివేదిక తెలిపింది. ప్రపంచ ఆర్థిక దృక్పథం స్వల్పంగా మెరుగుపడినప్పటికీ ఇంకా అనిశ్చితితోనే ఉందని, ఆస్తుల విలువలు, పెరుగుతున్న అప్పులు, భౌగోళిక-ఆర్థిక పునర్వ్యవస్థీకరణలు కృత్రిమ మేధను వేగంగా అమలు చేయడం వల్ల అవకాశాలు ప్రమాదాలు రెండూ ఉత్పన్నమవుతున్నాయని నివేదిక పేర్కొంది. సర్వేలో పాల్గొన్న చీఫ్ ఎకనామిస్టుల్లో దాదాపు 53 శాతం మంది రాబోయే ఏడాదిలో ప్రపంచ ఆర్థిక పరిస్థితులు బలహీనపడతాయని అంచనా వేస్తుండగా, గత ఏడాది సెప్టెంబరులో 72 శాతం మంది ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతిక రంగంపై అనిశ్చితి ఇంకా అధికంగానే ఉందని, అమెరికాలో ఏఐకి సంబంధించిన షేర్లు పడిపోతాయని 52 శాతం మంది భావిస్తుండగా, 40 శాతం మంది వాటి విలువలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

**NSD**

**EVE PM VISHWAKARMA HAAT:**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులు శిల్పకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న 'పీఎం విశ్వకర్మ హాట్ 2026' ప్రదర్శనను ప్రభుత్వం రేపటి నుంచి జాతీయ రాజధానిలో నిర్వహించనుంది. ఈ ప్రదర్శనను కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ ప్రారంభిస్తారు. దేశంలోని సంపన్నమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని స్మరించడమే కాకుండా వాటిని ప్రదర్శించడమే లక్ష్యంగా పీఎం విశ్వకర్మ హాట్ 2026 నిర్వహించబడుతోంది. జాతీయ అంతర్జాతీయ కొనుగోలుదారులు, వివిధ రంగాల భాగస్వాములు, సాధారణ ప్రజల ముందుకు కళాకారుల చేతిపనులను తీసుకెళ్లేందుకు ఈ ప్రదర్శన ఒక ముఖ్యమైన వేదికగా నిలవనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 117కు పైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండటం ద్వారా భారతదేశంలోని విభిన్న సాంప్రదాయ నైపుణ్యాలు హస్తకళలకు సమగ్ర ప్రతినిధిత్వం లభిస్తోంది. పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు మార్కెట్ ప్రాప్యతను పెంచడం, ఉత్పత్తులకు మెరుగైన గుర్తింపు కల్పించడం స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం కూడా ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యాల్లో ఒకటి. పీఎం విశ్వకర్మ హాట్ 2026కు విదేశీ దౌత్య కార్యాలయాల ప్రతినిధులను కూడా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం ఈనెల 31వ తేదీన ముగియనుండగా, ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

**NSD**

**కిషన్ రెడ్డి:**

భాగ్య రెడ్డి వర్మ జీవితం ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిందని , వారి ప్రేరణతో ఇప్పటికీ ఎంతో మంది సామాజిక కార్యక్రమాలు చేబడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సామాజిక మార్పు కోసం భాగ్యారేడ్డి ప్రారంభించిన విద్యాసంస్థల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉండని పేర్కొన్నారు. హైదరాబాద్ చాదర్ ఘాట్ భాగ్య మెమోరియల్ గర్ల్స్ హై స్కూల్ 83 వార్షికోత్సవంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న భాగ్య మెమోరియల్ గర్ల్ హై స్కూల్ ఎన్నో సామజిక ఉద్యమాలకు వేదిక అని అన్నారు. సామాజిక ఉద్యమకారుడిగా సంఘుసంస్కర్తగా సామాజిక చైతన్యం కోసం పేద ప్రజలకు , మహిళలు విద్య అందించాలనే ఉద్దేశంతోనే ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్ ను ప్రారంభించి పాఠశాలలనులను నెలకొల్పారన్నారు.

**MSL**

**VP – UTTARAKHAND:**

భారతదేశాన్ని స్వావలంబనతో కూడిన అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో రాబోయే రెండు దశాబ్దాలు అత్యంత కీలకమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఈ ప్రయాణంలో ఉత్తరాఖండ్‌కు ప్రత్యేక పాత్ర ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి, సేంద్రియ వ్యవసాయం, ఆయుష్, పర్యటన, స్టార్టప్‌లు నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాష్ట్రానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నాయకత్వంలో ఉత్తరాఖండ్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఉప రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

బైట్ … సీపీ రాధాకృష్ణన్

ఈరోజు డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో మీడియా పాత్రపై మాట్లాడిన ఉప రాష్ట్రపతి, ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువతలో సానుకూల ఆలోచనలను పెంపొందించేందుకు, దేశ నిర్మాణ భావనను మరింత బలోపేతం చేసేందుకు సానుకూలమైన, అభివృద్ధి దృక్పథంతో కూడిన కార్యక్రమాలకు మీడియా ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో ఉత్తరాఖండ్‌లో రహదారి, రైలు, వైమానిక సమాచార అనుసంధాన రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ఉపరాష్ట్రపతి తెలిపారు. చైనా, నేపాల్‌తో సరిహద్దులు కలిగిన రాష్ట్రంగా ఉత్తరాఖండ్‌కు ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, సరిహద్దు గ్రామాలే దేశ భద్రత బలానికి తొలి రక్షణ గోడలని ఆయన అన్నారు. మానా గ్రామాన్ని భారతదేశపు తొలి గ్రామంగా ప్రధాని పేర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే దూరదృష్టి గల ఆలోచనగా ఆయన అభివర్ణించారు.

**NSD**

**బండి సంజయ్:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సికింద్రాబాద్లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమకు అవకాశం ఇస్తే మున్సిపాలిటీ , కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక కార్పొరేషన్లు , మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తేస్తామన్నారు.

DESK

వింగ్స్ ఇండియా:

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన 'వింగ్స్ ఇండియా 2026'ను ఈనెల 28 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభించనున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమం ప్రపంచ విమానయాన రంగ భవిష్యత్తును ప్రదర్శించనుందని పేర్కొన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటుగా , ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో 20కి పైగా దేశాల నుండి అధికారిక ప్రతినిధి బృందాలు పాల్గొంటాయని తెలిపింది.

( ప్రెస్ నోట్ )

**ASCI:**

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ , సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ నిర్మల బాగ్చి మాట్లాడారు. ఆస్కి నుండి గ్రాడ్యుయేట్లయిన వారంతా మంచి స్థానంలో ఉన్నారన్నారు. వారంతా తమ హోదాల్లో ప్రతిభను కనబరుస్తునే సంస్థ ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు. అత్యుత్తమ విద్యా నైపుణ్యాలతో వందలాది మంది ఈ సంస్థ నుండి గ్రాడ్యుయేషన్ గుర్తింపును పొందడం గర్వంగా ఉందన్నారు. పిజీడీఎం ప్రోగ్రామ్ లో గ్రాడ్యేయేషన్ పొందిన వారికి మేడల్స్ ప్రధానం చేశారు.

(ఎంఎస్ఎల్ )

**REV. WPL-CRICKET:**

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో నవి ముంబైలోని డా. డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌కు, యూపీ వారియర్జ్ 188 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. అంతకుముందు, ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఈరోజు మరో మ్యాచ్‌లో అదే వేదికపై ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్‌ను 32 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

**GAURAV EP-I 17-01-2026**

**FUR. EVE. PM-MALDA RALLY**

Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone of development projects worth over 3,250 crore at Malda in West Bengal. The Prime Minister also flagged off four new Amrit Bharat Express trains, marking a major boost to rail connectivity and infrastructure in the state. Addressing the gathering, the Prime

Minister said the campaign to accelerate West Bengal's progress has gained fresh momentum from Malda, with projects aimed at improving travel, trade, and employment opportunities for the youth. Mr Modi said the train reflects the vision of a Viksit Bharat and showcases India's growing technological capabilities under the Made in India initiative. A key highlight of the event was the commencement of India's first Vande Bharat Sleeper train, which will connects Hawda in West Bengal and Guwahati in Assam. It will enhance long-distance travel with modern amenities and greater comfort. The Prime Minister said that Railway is rapidly modernizing, with electrification, station redevelopment, and over 150 Vande Bharat trains now running across the country, benefiting especially poor and middle-class families. New Amrit Bharat Express trains connect North Bengal with South and West India, strengthening links with Tamil Nadu, Maharashtra, and Karnataka.

**PIB/CB/KALYAN LAHA/ KOLKATA/ MAIL/ 1824 HRS.**

**GAURAV EP-I 17.01.2026**

**WORLD ECONOMIC FORUM- OUTLOOK**

South Asia remains the brightest growth spot among emerging regions, with India anchoring the outlook despite mounting trade headwinds. This is a key finding of the World Economic Forum's latest survey, released ahead of the Davos annual meeting next week. The Chief Economists Outlook notes that India is continuing on its reform pathway by reducing restrictions on employment. It adds that AI adoption is surging, alongside investments from US technology firms. According to the report, the global economic outlook has improved modestly but remains uncertain, with asset valuations, mounting debt, geoeconomic realignment and rapid artificial intelligence deployment creating both opportunities and risks. Nearly 53 per cent of chief economists surveyed expect global economic conditions to weaken in the year ahead, down from 72 per cent who held this view in September last year. Uncertainty around technology remains high, with 52 per cent expecting AI-related stocks in the US to decline and 40 per cent expecting gains.

On growth, expectations diverge by region, with economists expecting strong momentum in South Asia and East Asia and weak to moderate growth in Europe. South Asia has returned to the top of the regional growth outlook, according to two-thirds of the surveyed chief economists.

**<><>AYUSHI/ANKIT/ANI/1659 HRS**

**BS DP-I 17.01.2026**

**PM VISHWAKARMA HAAT**

PM Vishwakarma Haat 2026, an exhibition dedicated exclusively to artisans and craftspeople under the PM Vishwakarma Scheme starting from tomorrow at Dilli Haat in New Delhi. The exhibition will be inaugurated by the Micro, Small and Medium Enterprises Minister Jitan Ram Manjhi. The PM Vishwakarma Haat 2026 aims to celebrate and showcase country rich heritage of traditional craftsmanship. It will provide a prominent platform for artisans to exhibit and market their handcrafted

products to national and international buyers, stakeholders and the general public.

The Ministry said that more than 117 artisans from all States and Union Territories across the country will participate in the event, making it a pan-India representation of diverse traditional skills and crafts. The Haat seeks to enhance market access, improve visibility and create sustainable livelihood opportunities for beneficiaries of the PM Vishwakarma Scheme. The representatives from foreign missions have also been invited to the PM Vishwakarma Haat 2026. The event will culminate on the 31st of this month and will remain open to the public from 10:30 AM to 10 PM.

**<><>BHANU/ADITYA/1420**

**BS : PAWAN DP-I 17.01.2026**

**VP - UTTARAKHAND**

Vice President CP Radhakrishnan has said that the next two decades will be crucial in making India a self-reliant and developed nation. He said, Uttarakhand will play a special role in this journey. He highlighted the state's vast potential in renewable energy, organic farming, AYUSH, tourism, startups, and skill development. The Vice President expressed confidence that under the leadership of Chief Minister Pushkar Singh Dhami, Uttarakhand will achieve new heights of development.

**(S/B- VICE PRESIDENT -1 IN GNR MAIL)**

Speaking on the role of the media during a private event held in Dehradun today, the Vice President said that the media plays a vital role as the fourth pillar of democracy. He urged the media to give prominence to positive and development-oriented initiatives, which would help strengthen positive thinking among youth and reinforce the spirit of nation-building.

**(S/B- VICE PRESIDENT - 2 IN GNR MAIL)**

The Vice President said, under the leadership of Prime Minister Narendra Modi, Uttarakhand has witnessed significant progress over the past decade in road, rail, air, and communication connectivity. Emphasizing the state's strategic importance due to its borders with China and Nepal, he said that border villages are the first line of the nation's security and strength. Referring to the Prime Minister describing Mana village as India's first village, he termed it a visionary approach that prioritizes the development of border areas.

<><><>**SAKSHI SINGH/DEHRADUN/MAIL/1400 HRS**

**GAURAV EP-II 17-01-2026**

**REV. WPL-CRICKET**

In Women's Premier League (WPL) Cricket, UP Warriorz have set a target of 188

runs for Mumbai Indians at Dr. DY Patil Sports Academy in Navi Mumbai. Put into bat, UP Warriorz scored 187 for eight wickets in stipulated 20 overs. In reply, Mumbai Indians were ........... for ............ in ........... overs, when reports last came in. Earlier, Mumbai Indians won the toss and opted to bowl first. In another match today, Delhi Capitals will take on Royal Challengers Bengaluru at the same venue. The match will start at 7:30 PM. Royal Challengers Bengaluru had defeated Gujarat Giants by 32 runs yesterday.

**<><><>PARAS/NET/CB/1706 HRS**